GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 6-2-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



- సింగరేణికి బదులుగా ఏఎంఆర్ కంపెనీకి 30 ఏళ్ల పాటు లీజు
- బొగ్గు ఓవర్ లోడింగ్ ను తక్షణమే నిలిపివేయాలి : జిల్లా కలెక్టర్
- చెల్పూర్ కేటీపీపీకి పాతిక టన్నుల బొగ్గు.. చేతులెత్తిన జెన్కో
- సమగ్ర విచారణతో కలెక్టర్ స్పందించాలి : జిల్లా ప్రజలు

రాష్ట్రంలోని బొగ్గు గనులు వేలం వేయొద్దని, సింగరేణికే అప్పగించాలని పట్టుబడుతున్న రాష్ట్ర ప్రభుత్వం.. సిరులు కురిపించే తాడిచెర్ల బొగ్గు బ్లాక్ను ప్రైవేటుకు కట్టబెట్టింది. టీఎస్ జెన్కోకు కేటాయించిన ఈ బొగ్గు బ్లాక్ ను.. సింగరేణికి బదులుగా ఏఎంఆర్ కంపెనీకి 30 ఏండ్లపాటు లీజుకు ఇచ్చింది. దీంతో వేల కోట్ల రూపాయల విలువైన బొగ్గు నిల్వల దోపిడీకి దారులు వేసినట్లైంది.

## తాడిచర్ల బొగ్గు గనుల్లో
# మొదలైన ఓవర్ లోడింగ్

2లో



## యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలను బయపెడుతున్న పెద్దపులి

8లో

## పరామర్శించేందుకు వెళ్లి.... పరలోకాలకు

మండలంలోని మాదారం గ్రామపరిధిలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బంధువును పరామర్శించేందుకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఆటో ఒక లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఓ యువతి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు యువతులకు తీవ్ర గాయాలయ్యాయి. కొత్తగూడెంలోని ఓ ప్రవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కల్లూరి ప్రమీల అన్నయ్య ప్రశాంత్ను పరామర్శించేందుకు కుటుంబ సభ్యులు, బంధువులు వెళ్లారు. అక్కడి నుంచి ఆటోలో తిరిగి వస్తుండగా మాదారం గ్రామం సమీపంలో ఎదురుగా వచ్చిన లారీని ఆటో బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తాటి సుబ్బనగూడెం గ్రామానికి చెందిన కారం వెంకటేష్, నాగలక్ష్మి దంపతుల పెద్ద కుమార్తె కారం నాగేశ్వరి (22) తీవ్ర గాయాలపాలై సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయింది.

# ఎస్టిపిపి సేవా సమితిలో ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులు ప్రారంభం



**మంచిర్యాల, క్రైమ్ మిర్రర్,-జూ** సింగరేణి సేవా సమితి, ఎస్టిపిపి ఆధ్వర్యంలో గురువారం ప్లాంట్ ప్రభావిత గ్రామ మహిళలకు ఉచిత కంప్యూటర్ డి.టి.పి. శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఖకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవా (సేవ) (సింగరేణి ఎంప్లాయిస్ వైఫ్స్ అసోసియేషన్ ) అధ్యక్షురాలు శ్రీమతి సిహెచ్. శివకుమారి- చిరంజీవి సేవా (సేవ) గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి ఆశ-నరసింహ రావు హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. అలాగే గౌరవ అతిథులుగా ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి, జిఎం (పిసిఎస్) అండ్ (ఓ,ఎం) ఎం. మదన్ మోహన్ గారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా సేవా అధ్యక్షురాలు శివకుమారి- చిరంజీవి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ, సింగరేణి సేవా సమితి ద్వారా ప్లాంటు ప్రభావిత గ్రామాల యువత, మహిళల కోసం అనేక రకాల ఉపాది శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటివరకు టైలరింగ్, బ్యుటిషియన్, ఫాషన్ డిజైనింగ్ వంటి శిక్షణా తరగతులను అందిచామని, మెజారిటీ యువత కోరిక మేరకు మొదటి సారి ఇక్కడ కంప్యూటర్ డి.టి.పి. శిక్షణా తరగతులు ప్రారంబిస్తున్నామని తెలిపారు. మహిళలు ఇటువంటి ఉపాది శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని తమ జీవితంలో పైకి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం గత 2024-25 సంవత్సరంలో టైలరింగ్ మరియు ఫాషన్ డిజైనింగ్ లో శిక్షణ పూర్తిచేసుకుని, ఖాది గ్రామోద్యోగ్- హైదరాబాద్ వారు నిర్వహించిన పరిక్షలలో ఉత్తిర్ణులైన వారికీ సర్టిఫికెట్లు అందచేయడం జరిగింది. కార్యక్రమంలో సేవా అధ్యక్ష ంరాలు శ్రీమతి శివకుమారి- చిరంజీవి, గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి ఆశ-నరసింహ రావు, లేడీస్ క్లబ్ సెక్రెటరి శ్రీమతి నిలిమా పంతుల, ఈడి సిహెచ్. చిరంజీవి, జిఎం (పిసిఎస్) అండ్ (ఓ,ఎం)ఎం. మదన్ మోహన్, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ పంతులా, ఏఐటియూసి అసిస్టెంట్‌పిట్ సెక్రెటరీ జోగు పర్శయ్య, డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, సింగరేణి సేవా సమితి(ఎస్ ఎస్ఎస్) కో-ఆర్డినేటర్ శ్రీమతి అరుణ, కంప్యూటర్ శిక్షకులు రాజ్ కుమార్, ఇతర అధికారులు మహిళలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తాడిచర్ల బొగ్గు గనుల్లో 'మొదలైన ఓవర్ లోడింగ్'

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం 2005లో క్యాప్టివ్ మైనింగ్ కింద భూపాలపల్లి జిల్లాలోని తాడిచెర్ల బ్లాక్ ను జెన్కోకు కేటాయించింది. జెన్ కోకు కేటాయించిన గనిలో బొగ్గు ఉత్పత్తి చేపట్టేందుకు అప్పటి సీఎం వైఎస్ఆర్ హయాంలో పీఎల్ఆర్ కంపెనీ కాంట్రాక్టు దక్కించుకుంది. ప్రైవేటు కంపెనీకి కాంట్రాక్టు ఇవ్వడాన్ని నిరసిస్తూ 2011లో కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేశాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో తాడిచెర్ల గనుల వ్యవహారం సంచలనం రేపింది. స్పందించిన అప్పటి సీఎం రోశయ్య పీఎల్ఆర్ కంపెనీ కాంట్రాక్టు రద్దు చేసి తాడిచర్ల బొగ్గు తవ్వకాలు చేపట్టాలని సింగరేణి సీఎండీకి లెటర్ రాశారు. కార్మికులకు ఉపాధితో పాటు సింగరేణి కంపెనీకి లాభాలు తెచ్చిపెడుతుందనుకున్న తాడిచెర్ల బ్లాక్.. స్వయంగా రాష్ట్ర ప్రభుత్వమే జెన్ కో ద్వారా ఏఎంఆర్ కంపెనీకి ఈ బ్లాక్ ను అప్పగించటం సందేహాలకు తావిచ్చింది.



**చేతులెత్తేసిన జెన్ కో..**

తాడిచెర్ల ఓసీ కోల్ మైనింగ్ చేపట్టాల్సిన జెన్కో సంస్థ దానికి తగినట్లుగా ఉద్యోగులను నియమించుకోవాలి. మిషనరీ ఏర్పాటు చేసుకోవాలి. ఓపెన్ కాస్ట్ నుంచి కన్వేయర్ బెల్ట్ ద్వారా 18 కి.మీ దూరంలో ఉండే చెల్పూర్ లోని కేటీపీపీకి ఏడాదికి 25 లక్షల టన్నుల బొగ్గును తరలించాలి. ఇవన్నీ తమకు భారమని జెన్కో చేతులెత్తేసింది. కానీ సింగరేణికి ఇవ్వకుండా ప్రైవేటు కంపెనీకి లీజుకివ్వటం బొగ్గు దోపిడీ దందాను బయటపెట్టినట్లయింది. అందుకే నాలుగేండ్లు గడుస్తున్నా ఇక్కడ కన్వేయర్ బెల్ట్ నిర్మాణం జరపలేదు. ఇప్పటికీ 60 కిలోమీటర్లు లారీల ద్వారా చెల్పూర్ కేటీపీపీకి బొగ్గు రవాణా జరుగుతోంది.

**మొదలైన బొగ్గు ఓవర్ లోడింగ్..**

తాడి చర్ల మైనింగ్ లో బొగ్గు ఓవర్ లోడింగ్ కు తావు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గతనెలలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన మూడునాళ్ల ముచ్చటగా క్షేత్రస్థాయి అధికారులు బొగ్గు ఓవర్ లోడింగ్ ను నిలిపివేశారు. కానీ ఏఎంఆర్ కంపెనీ కాంట్రాక్టర్లు ఒత్తిడితో మళ్లీ ఓవర్ లోడింగ్ మొదలవడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. జిల్లా కలెక్టర్ నిబంధనలను పక్కనపెట్టి ఏఎంఆర్ కంపెనీ కాంట్రాక్టర్ల ఒత్తిడితో ఓవర్ లోడింగ్ జరుగుతుండడంతో ప్రజానీకంలో తీవ్ర అసంతృప్తి నిలబడింది.

**సమగ్ర విచారణతో కలెక్టర్ స్పందించాలి : ప్రజలు**

తాడిచెర్ల మైనింగ్ జరుగుతున్న బొగ్గు అక్రమ రవాణా పై మరియు బొగ్గు ఓవర్ లోడింగ్ పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి బొగ్గు ఓవర్ లోడింగ్ ను అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ప్రజల నేటి మౌనం భవిష్యత్ అంధకారానికి నాంది

**మంచిర్యాలరూరల్ క్రైమ్ మిర్రర్** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు. ఆ హక్కు సరిగ్గా వినియోగించబడినప్పుడు సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుంది.అదే నిర్లక్ష్యానికి గురైతే,ప్రజల జీవితాలే అంధకారంలోకి జారిపోతాయి.నేడు మనం చూస్తున్న పరిస్థితి ఇదే.మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర (ఇండిపెండెంట్) అభ్యర్థులు కూడా రంగంలోకి దిగారు.ప్రతి డివిజన్‌లో ప్రజల గడప తడుతూ, "మాకే మీ అమూల్యమైన ఓటు వేయలి" అంటూ అభ్యర్థనలు చేస్తున్నారు. మాటలతో,హామీలతో, లాలనలతో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి.కానీ ఇక్కడే ఒక ముఖ్యమైన ప్రశ్న ఉత్పన్నమవుతోంది.ఈ అభ్యర్థులకు నిజంగా మన డివిజన్ సమస్యలపై అవగాహన ఉందా?ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల గురించి వారు తెలుసుకున్నారా?గెలిచిన తరువాత ప్రజల కోసం నిలబడే ధైర్యం, చిత్తశుద్ధి వారికి ఉందా? దురదృష్టవశాత్తూ,ఈ ప్రశ్నలను అడగాల్సిన ప్రజలే మౌనంగా ఉన్నారు.అభ్యర్థిని ప్రశ్నించకుండా,వారి గతాన్ని పరిశీలించకుండా, కేవలం మాటల మాయలో పడి ఓటు వేయడానికి సిద్ధపడుతున్నారు. ఈస్థబ్దత,ఈనిర్లక్ష్యం,రేపటి మన జీవితాలకు తీవ్రమైన దుష్పరిణామాలను తెచ్చిపెట్టే ప్రమాదం ఉంది.ఓటు అనేది సాధారణ విషయం కాదు. అది ఒక వజ్రాయుధం.ప్రజల చేతుల్లో ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధం. ఆ ఆయుధాన్ని స్థిరత్వం లేని, బాధ్యత లేని,ప్రజల పట్ల కనీస అవగాహన లేని అనామకుల చేతికి అప్పగిస్తే, తర్వాత కాలంలో బాధపడాల్సి వచ్చేది ప్రజలే. నేడు వేసిన తప్పు ఓటు,రేపటి అభివృద్ధిని అడ్డుకుంటుంది.మన డివిజన్ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీలు మాత్రమే కాదు. తాగునీరు,విద్య,ఆరోగ్యం,పారిశుధ్యం,భద్రత, ఉపాధి వంటి రాజ్యాంగం కల్పించిన మౌలిక అవసరాలు ప్రతి పౌరుడికి న్యాయంగా అందాల్సిందే. ఈఅవసరాలను ప్రభుత్వ స్థాయిలో సాధించేందుకు పోరాడగల,ప్రజల గొంతుకగా నిలబడగల నాయకుడిని మనమే ఎంపిక చేయాలి.

# గల్ఫ్ కార్మికుడు చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందచేత.

**జన్నారం,ఫిబ్రవరి5క్రైమ్ మిర్రర్,** జన్నారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గొర్రె శాంతయ్య బతుకు దెరువు కోసం అప్పులు చేసి కువైట్ వెళ్లి నానా ఇబ్బందులు పడ్డాడు. అక్కడ సరైన పని, జీతం లేకపోవడంతో స్వదేశానికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డాడు.గొర్రె శాంతయ్య కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్యకు తెలుపగా ,ఆయన టి జి డబ్ల్యు డబ్ల్యు సి కువైట్ శాఖ సంయుక్త కార్యదర్శి పందిరి నర్సయ్యకు సమాచారం అందించి గొర్రె శాంతయ్యను స్వదేశానికి పంపేలా కృషి చేశారు. అప్పుల పాలైన గొర్రె శాంతయ్య స్వదేశానికి వచ్చిన తర్వాత అనారోగ్య పాలవడంతో ఆయన చికిత్స నిమిత్తం తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ సంస్థ మరియు సభ్యుల ఆధ్వర్యంలో గురువారం రోజున రూపాయలు 19,700 ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన గొర్రె శాంతయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగాల వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ కమిటీ కార్యదర్శి గజ్జెల్లి ఇజ్రాయిల్, రేషవేణి లచ్చన్న, సంతపురి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు



# ప్రచారం ప్రారంభించిన నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్

- ఇంద్రేశం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం
- అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని వినతి
- కాంగ్రెస్ లో  చేరిన పలు పార్టీల నాయకులు

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 05:** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ లు కలిసి కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం ఇంద్రేశం మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఇద్దరు నేతలు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిదిలో వార్డు నంబర్ 15 బచ్చుగుడా లో కాంగ్రెస్ అభ్యర్థి సరితను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారెంటీలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. పటాన్ చెరు ప్రాంత అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రత్యేక ప్రణాళిక తో ముందుకు సాగుతుందని తెలిపారు. ఇప్పటికే ఇంద్రేశం మున్సిపాలిటీకి రూ.15 కోట్ల ప్రత్యేక నిధులను అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని,



ఆ నిధులతో ప్రజల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తూ పనులు ప్రారంభిస్తామని వివరించారు. అధికారంలో ఉన్న పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి చెయ్యి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలు పార్టీల నేతలు కరుణాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కిష్ట రెడ్డి, వెంకట్ రెడ్డి, 40 మంది తదితరులు కాంగ్రెస్ లో చేరారు. వారికి నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివ స్వాములకు (బిక్ష) అన్నప్రసాదం



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివదీక్ష చేస్తున్న స్వాములకు గురువారం రోజు రాయిపల్లి గ్రామ వాస్తవ్యులు భారతీయ జనతా పార్టీ మండల నాయకులు నాతి బిక్షపతి గౌడ్ వాణి దంపతులు (అన్నప్రసాదం,బిక్ష,)ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారికి,వారి కుటుంబ సభ్యులకు ఆ పరమేశ్వరుడు అష్టఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలిగించాలని శివ స్వాములు ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో బెజ్జరబోయిన సాయి,గురుశివస్వామి అయోధ్య,శివ స్వాములు నరసింహ,సోమేశ్, నర్సిరెడ్డి, శ్రీశైలం, భాగ్యలక్ష్మి ,శ్యామ్, విజయ్,ఉపేందర్, వెంకటేష్, యాదగిరి నర్సయ్య, ప్రసాద్, సంతోష్, సందీప్, పురుషోత్తం, దామోదర్ సాయి,రాజు, మల్లేష్, విప్లవ్, రవి, సురేష్,భక్తులు, తదితర స్వాములు పాల్గొన్నారు.

### ఆలేరులో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బీర్ల ఐలయ్యతో కలిసి పాల్గొన్న ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో 6వ, 7వ, 12వ వార్డుల్లో ప్రభుత్వ విప్ శాసన సభ్యులు బీర్ల ఐలయ్యతో కలిసి ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, పట్టణ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు తండ శ్రీశైలం గౌడ్,భాషబోయిన పాపయ్య యాదవ్,ఎద్దు వెంకన్న,తొండల అనిల్ కుమార్ గౌడ్,కోరే మహేష్, లోడి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువసేన ఆధ్వర్యంలో రాఘవాపురం, మోదుగు బావిగూడెం సర్పంచులకు సన్మానం

- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు గనగాని మల్లేష్ గౌడ్ నిర్వహణలో



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువసేన ఆధ్వర్యంలో రాఘవాపురం మరియు మోదుగుబావిగూడెం గ్రామ పంచాయతీల సర్పంచులు యరుకల యతీశ్వర్ గౌడ్ మరియు కోల శ్రీహరిలను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు గనగాని మల్లేష్ గౌడ్ సన్మాన కార్యక్రమం చేపట్టి వారి నాయకత్వంలో సన్మానించారు.

## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన దుబ్బ సుక్కమ్మ,అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు, విషయం తెలిసిన వెంటనే వారి యొక్క కుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి,సహకారంతో 5,000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత ఏ జే ఆర్ టీం సభ్యులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ బోధనతో మెరుగైన ఫలితాలు

- అవగాహన కల్పిస్తున్న విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** డిజిటల్ బోధనతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్  అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ అండ్ టెక్నాలజీపై పి ఏం శ్రీ స్కూల్స్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈరోజుతో పీఎం శ్రీ పాఠశాలలో పనిచేస్తున్న హెడ్మాస్టర్లకు మరియు అందరూ టీచర్లకు డిజిటల్ టూల్స్ పై ట్రైనింగ్ ముగిసిందని. డిజిటల్ టూల్స్ గూగుల్ షీ ట్స్, డాక్స్ స్లైడ్స్ రైటర్ ల  మరియు లూమి సాఫ్ట్వేర్ పై అవగాహన కల్పించారు. ఆయ న మాట్లాడుతూ జిల్లాలోని 27 పీఎంశ్రీ పాఠ శాలల్లో ఐసీటీ, ఏఐ ద్వారా విద్యాబోధన చేయాలన్నారు. ల్యాప్టాప్లు, ట్యాబ్లు సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. పీఎం శ్రీ పాఠశాలలను మోడల్ స్కూళ్లుగా తీర్చిది ద్దాలన్నారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి ఎం.డి షర్ఫుద్దీన్ రిసోర్స్పర్సన్లు కృష్ణమోహన్, జహీర్, జంగయ్య, మహేష్ మరియు ఖలీల్, పీఎం శ్రీ పాఠశాలల నుంచి వచ్చిన తెలుగు, హిందీ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బోరుబావికి పూర్తిస్థాయిలో కరెంట్ మోటార్ సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు

- తెలిపిన టి రేపాక సర్పంచు, ఉప సర్పంచు,గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులు

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుర్కల రేపాక గ్రామంలో దుర్గమ్మ దేవాలయం సమీపంలో ఉన్న బోర్ మోటార్ సౌకర్యం లేక నిరుపయోగంగా ఉండటం గమనించి, ఈ సమస్యను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి నూతన మోటార్, వైర్, స్టార్టర్, పైపులు మరియు గ్రామానికి నీటి సరఫరా చేసే ట్యాంక్ వరకు జీఏ పైప్‌లైన్,హెచ్డీ పైప్‌లైన్‌తో పాటు అవసరమైన మొత్తం మెటీరియల్‌ను అందజేయడం జరిగింది.ఈ గొప్ప సహాయానికి టి రేపాక గ్రామ పంచాయతీ, గ్రామ ప్రజల తరపున ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఏనుతుల బాస్కర్,పంచాయతీ కార్యదర్శి అనీషా బేగం,గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గల్లి గల్లి కాదు.. ఇంటింటికి ప్రచారం చేస్తాం

- బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను వివరిస్తాం
- కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు) :** కెసిఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తామని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జరుపుల దశరథ్ నాయక్ అన్నారు. ఆమనగల్ మున్సిపాలిటీ 3 వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి అంజలి రమేష్ ను భారీ మెజార్టీతో గెలిపించడానికి రామునుంతల సర్పంచ్ శీను నాయక్ తో కలిసి గురువారం ఆయన ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లని కాగితం అని 'కల్యాణలక్ష్మి' చెక్కులు అటు 'తులం బంగారం' అతీగతి లేదని, రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో యూరియా కోసం తెల్లవారుజాము నుంచే అన్నదాతలు రోడ్లపై పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం కళ్లు తెరవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా అందని 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై సోయి లేదని, ఆమనగల్ పట్టణ కేంద్రంలో మేము చేసిన అభివృద్ధి మీ ముందే ఉందని ప్రతి వార్డులో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అలాగే ఆమనగల్ పట్టణ రూపురేఖలు మార్చాం అన్ని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాటల కాలం ముగిసింది.. బిఆర్ఎస్ కాలం మొదలైంది..

- తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని భవిష్యత్తులో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ 2, 3వ వార్డులో గురువారం ఆయన స్థానిక నాయకులతో కలిసి 120 ప్రచారం నిర్వహించారు. 2, 3వ వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సువర్ణ దేవేందర్ నాయక్, రాములు నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, ప్రతి వర్గానికి న్యాయం చేసే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. 2,3వ వార్డుల్లో అభివృద్ధి కొనసాగాలంటే అనుభవం కలిగిన సువర్ణ దేవేందర్ నాయక్, రాములు నాయక్ లను గెలిపించాల్సిన అవసరం ఉందని ప్రజలను కోరారు. ప్రచారంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీకి తమ మద్దతు ప్రకటించారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని పార్టీ నాయకులు తెలిపారు.



# 4వ వార్డు అభివృద్ధికై వడ్డేపల్లి యాదగిరిని గెలిపించండి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 05(క్రైమ్ మిర్రర్):** 4వ వార్డు అభివృద్ధికై సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి గారినే గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పోచంపల్లి పట్టణంలోని 4వ వార్డు నుండి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి ని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఇప్పటివరకు దేశాన్ని, రాష్ట్రాన్ని, మున్సిపల్ పట్టణాలను ఏలిన పార్టీలు అభివృద్ధి మరిచి మళ్ళీ ఇప్పుడు ఎన్నికల్లో మాకు ఓట్లు వేసి గెలిపించాలని అనడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటిదాకా పరిపాలన చేసిన పార్టీలు ఎందుకు పట్టణాలను అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు..? 74వ రాజ్యాంగ సవరణ పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన కొన్ని నియమ నిబంధనలను స్పష్టంగా పేర్కొందని అందులో పౌరులకు సంబంధించిన ఆరోగ్య సంరక్షణ, విద్యా పరిరక్షణ, గృహ నిర్మాణము, రవాణా, మౌలిక వసతులు తీర్చవలసిన బాధ్యత ఆయా స్థానిక సంస్థలపైనే ఉంటుందని తేల్చి చెప్పారని కానీ అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు వీటిని గాలికి వదిలాయని విమర్శించారు. పోచంపల్లి పట్టణం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అన్నారు. పట్టణంలో ఏ వార్డు చూసినా రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్తు, వీధి లైట్లు లాంటి సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని తెలిపారు. ప్రధానంగా 4వ వార్డులో ఎక్కువ శాతం దళితులు, పేదలు నివసిస్తున్నారని వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఉపాధి, మురికి కాలువలు, సీసీ రోడ్లు లాంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయని, వార్డును ఆనుకొని స్మశాన వాటిక ఉన్నదని దానికి చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ఇరుకు రోడ్లతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. వార్డులో ఉన్న ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే నిరంతరం ప్రజల ఉండి ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి నే వార్డు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని నర్సింహ కోరినారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు పోన్నమోని కృష్ణ, బుగ్గ లక్ష్మయ్య, బొడిగ రాజన్ బాబు, పోతగల రామచంద్రం, గుర్ర బాలయ్య, నల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిట్కూల్ లో శనివారం సంత ప్రారంభం



**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 05:** మెదక్ జిల్లా చిలప్ చెడ్ మండలం లోని చిట్కూల్ గ్రామంలో ప్రజల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన సంతను శనివారం ప్రారంభించారు. ఈ సంత ప్రారంభంతో గ్రామ ప్రజలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పండ్లు, ధాన్యాలు తదితర సరుకులు ఒకేచోట అందుబాటులోకి రానున్నాయి. దీంతో పాటు స్థానిక రైతులు, చిరు వ్యాపారులు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునే అవకాశాలు విస్తరించనున్నాయి. ఇప్పటివరకు సంత అవసరాల కోసం సమీప గ్రామాలు, పట్టణాలకు వెళ్లాల్సి రావడంతో ప్రజలకు సమయం, ఖర్చు భారంగా మారింది. నూతన సంత ప్రారంభంతో ఆ సమస్యకు పరిష్కారం లభించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వాణిజ్య కార్యకలాపాలు పెరగడంతో పాటు, స్థానిక ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అధికారులు పేర్కొన్నారు. సంత ప్రారంభ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృద్ధిలో సంతల పాత్ర కీలకమని, రైతులకు గిట్టుబాటు ధరలు లభించేందుకు ఇలాంటి మార్కెట్లు దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్తులో సంతను మరింత విస్తరించి అన్ని వసతులతో కూడిన స్థిర మార్కెట్‌గా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చిట్కూల్‌లో ప్రారంభమైన ఈ సంత ఒక కీలక ముందడుగుగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఎన్నికలు సజావుగా జరగాలి: రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ

- క్యాతనపల్లి పోలింగ్ కేంద్రాల విస్తృత తనిఖీ

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 5: (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఈ నెల 11న జరగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. శాంతియుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా శాంతిభద్రతలను పటిష్టం చేయాలని, ఎక్కడైనా ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉంటే ముందస్తుగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున స్టేషన్ల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సీపీ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కడా జనసమూహం లేకుండా చూడాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్‌కు దిశానిర్దేశం చేశారు. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమలో కమిషనర్‌తో పాటు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సీఐ రమేష్, రామకృష్ణాపూర్ ఎస్సై శ్రీధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బి ఆర్ఎస్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం.



**ఇల్లందు, ఫిబ్రవరి 05:** మున్సిపాలి పరిధిలోని రెండవ వార్డు బి ఆర్ ఎస్ కౌన్సిల్ అభ్యర్థి కటకం పద్మావతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బుధవారం కౌన్సిల్ అభ్యర్థితో పాటు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ పాంప్లెట్ ను పంపిణీ చేశారు. బిఆర్ఎస్ తోనే పేద ప్రజల అభ్యున్నతి ముడిపడి ఉందని, ప్రజలు ఏ ప్రభుత్వంలో ఏ అభివృద్ధి జరిగిందో గుర్తించి ఓటును వెయ్యాలని కోరారు. మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి వార్డ్ కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీతోనే వార్డుల అభివృద్ధి

7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాసార్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి



**చౌటుప్పల్.ఫిబ్రవరి 05. క్రైమ్ మిర్రర్:** ఏడవ వార్డు అభివృద్ధే శ్రేయస్సుగా భావించి వస్తున్నానని, తను ఆశీర్వదించి ఏడో వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని కోరుతూ ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని మున్సిపాలిటీలో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఏడవ వార్డులో మరింత అభివృద్ధి సాధించి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలలో చేయి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపిస్తే ఏడవ వార్డును మరింత అభివృద్ధి చేయడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఏ పార్టీకి కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఏడవ వార్డు అభివృద్ధి సాధ్యమన్నారు. ఏడవ వార్డును ఆదర్శవార్డుగా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు, కాంగ్రెస్ నాయకులు, యువత పాల్గొన్నారు.

# నియోజకవర్గ స్థాయి క్రీడోత్సవాల్లో ఆత్మకూరు (ఎం)మండలం ప్రథమ స్థానం



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో సీఎం కప్ 2025-26 కొలనుపాకలో జరిగిన ఆలేరు నియోజకవర్గ స్థాయి క్రీడోత్సవాల్లో ఆత్మకూరు(ఎం) మండలం మొదటి స్థానంలో నిలిచింది. బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొని వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన నేతాజీ యువజన మండలి సభ్యులు యాస మహేందర్ రెడ్డి,ఎలిమినేటి మురళి కృష్ణ,గుండెగాని కిరణ్ కుమార్,యాస సుభాష్ రెడ్డి,కోల అఖిల్ పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడాస్ఫూర్తి కలిగి ఉండాలి

గ్రామస్థాయిలో ఉన్న క్రీడాకారులకు సీఎం కప్పు ప్రత్యేక వేదిక

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలంలో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి క్రీడోత్సవాలను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడాకారులతో కలిసి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ... పూర్వం రోజుల్లో క్రీడలకు అంతగా ప్రాధాన్యత ఉండేది కాదని, గ్రామీణ ప్రాంతంలో ఆటలాడుదాం అనుకున్న మైదానాలు ఉండేవి కావని, రేవంత్ రెడ్డి సర్కార్ లో ప్రజా పాలన ప్రభుత్వం వచ్చాక సీఎం కప్పు మొదటి ఎడిషన్, రెండవ ఎడిషన్ ద్వారా లక్షల్లో విద్యార్థులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని ఘనపరుస్తున్నారన్నారు.జీవితంలో ఓడిపోతే చెడిపోయినట్లు కాదని, ఓటమి అనేది గెలుపు కోసం నిరంతరం శ్రమించే యోధులుగా చరిత్రలో నిలుస్తారని అన్నారు. గ్రామస్థాయిలో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను వారి నైపుణ్యతను బట్టి అకాడమీలో చేర్పించి ప్రత్యేక శిక్షణ ఇప్పించి జాతీయస్థాయిలో రాణించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలను అందుబాటులో ఉంచే విధంగా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. యువత ఎలాంటి చెడు వ్యసనాలకు వెళ్ళొద్దని ప్రజా ప్రభుత్వం యువత కోసం మానసిక ఉల్లాసం, క్రీడా దృఢత్వం , క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యం వెలికి తీసేందుకు సీఎం కప్పు మొదటి ఎడిషన్, రెండవ ఎడిషన్ వంటి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. గత ప్రభుత్వా హయంలో క్రీడారంగానికి 10 ఏళ్ల కాలంలో 350 కోట్లు కేటాయించి, క్రీడాలను, క్రీడాకారులను, విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ లో రెండేళ్ల కాలం వ్యవధిలో 850 కోట్లు కేటాయిస్తూ.. క్రీడాకారుల కోసం ఉన్న పాత జీవోలను మారుస్తూ... కొత్త పాలసీలను తెచ్చి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ కుమార్, డీఈవో అబ్దుల్ గని, సురేందర్ రెడ్డి, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బెంచీల బహుమానం

కామినేని దుర్గ కుమార్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూర్చోవడానికి బెంచీలు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు పెదకాపర్తి గ్రామవాసి అయిన కామినేని దుర్గాకుమార్ 68డ్యుయల్ డెస్క్ బెంచీలను (వీటి విలువ నాలుగున్నర లక్షల రూపాయలు ) బహుమానంగా ఇచ్చారు. కావున ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీఠం శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కామినేని దుర్గా కుమార్ పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, మరియు విద్యార్థిని,విద్యార్థులు గ్రామ పెద్దల సమక్షంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం వెంకటేష్ చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూర్చోవడానికి బెంచీలు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు పెదకాపర్తి గ్రామవాసి అయిన కామినేని దుర్గాకుమార్ 68డ్యుయల్ డెస్క్ బెంచీలను (వీటి విలువ నాలుగున్నర లక్షల రూపాయలు ) బహుమానంగా ఇచ్చారు. కావున ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీఠం శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కామినేని దుర్గా కుమార్ పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, మరియు విద్యార్థిని,విద్యార్థులు గ్రామ పెద్దల సమక్షంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటం వెంకటేష్ ఉప సర్పంచ్ ఓర్సు సైదులు వార్డ్ మెంబర్స్ మాజీ సర్పంచ్ కందిమల్ల శిశుపాల్ రెడ్డి స్టేజి ఏర్పుల నరసింహ అజీత్ రెడ్డి నీలకంఠ నరేష్ నీలకంఠం లింగస్వామి మాజీ ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి చేకూరి గణేష్ , గంట్ల తిరుమల్ రెడ్డి శ్రీ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బచ్చు లుకేందర్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఉప సర్పంచ్ ఓర్సు సైదులు వార్డ్ మెంబర్స్ మాజీ సర్పంచ్ కందిమల్ల శిశుపాల్ రెడ్డి స్టేజి దాత ఏర్పుల నరసింహ గారు అజీత్ రెడ్డి నీలకంఠ నరేష్ నీలకంఠం లింగస్వామి మాజీ ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి చేకూరి గణేష్ , గంట్ల తిరుమల్ రెడ్డి గారు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బచ్చు లుకేందర్ రెడ్డి రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమానికి హాజరైన --- తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం , బి . ఆర్ ఫంక్షన్ హాల్ లో చిట్యాల మండల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తెరటుపల్లి హనుమంతు అమ్మ తెరటుపల్లి అనసూయమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై , ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



# ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమ అమలు తీరుపై డీఈవో క్షేత్రస్థాయి పరిశీలన

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి( నాగర్ కర్నూల్ ):** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, ఖానాపూర్ లో ఎఫ్ ఎల్ ఎస్ (ఖీశీబఅన్ఫ్అశీఋుశ్రీ ాఱ్వతీఖఎఎ ఖఅఎ ాఁబఎఎ) కార్యక్రమం అమలు తీరును జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 3వ తరగతి విద్యార్థుల ప్రాథమిక చదవడం, రాయడం, గణిత సామర్థ్యాల అభివృద్ధికి చేపట్టిన చర్యలు, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, యాక్షన్ ప్లాన్ అమలు స్థితి, విద్యార్థుల సాధన స్థాయి మొదలైన అంశాలను సమగ్రంగా విశ్లేషించారు.

### ఎఫ్ ఎల్ ఎస్ అమలు తీరుపై పరిశీలన

పాఠశాలలో మాక్ టెస్ట్1, మాక్ టెస్ట్2 నిర్వహణకు సంబంధించిన వివరాలను విద్యార్థులను వ్యక్తిగతంగా 1:1 విధానంలో ప్రశ్నించి, ఫలితాలు నమోదు చేసిన రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిలో ఉన్న వ్యత్యాసాలను గుర్తించి, ప్రత్యేకంగా వెనుకబడిన అంశాలను విశ్లేషించారు. ఎస్సీఆర్టీ తెలంగాణ వారు అందించిన మూడవ తరగతి ఎఫ్ ఎల్ ఎస్ ఐటమ్ బ్యాంక్ పాఠశాలలో అందుబాటులో ఉందా లేదా అనే విషయాన్ని పరిశీలించి, దాని వినియోగ స్థితిని సమీక్షించారు. ఐటమ్ బ్యాంక్‌ను యాక్షన్ ప్లాన్‌కు అనుగుణంగా తరగతుల్లో ఉపయోగిస్తున్నారా లేదా అనే అంశంపై లోతైన పరిశీలన చేశారు.

### యాక్షన్ ప్లాన్ అమలు... ప్రస్తుత స్థితి

పాఠశాల స్థాయిలో రూపొందించిన యాక్షన్ ప్లాన్‌ను పరిశీలించి, ఆ ప్రణాళిక ప్రకారం తరగతులు నిర్వహిస్తున్నారా, విద్యార్థులతో నిరంతర సాధన జరుగుతున్నదా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రస్తుతం యాక్షన్ ప్లాన్ ప్రకారం భాషలో ఐదవ ప్రశ్న, గణితంలో ఆరవ ప్రశ్నపై విద్యార్థులకు సాధన జరుగుతున్నట్లు గుర్తించారు. విద్యార్థులు ఐటమ్ బ్యాంక్ ఆధారంగా వివిధ ప్రశ్నలపై ప్రాక్టీస్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

### విద్యార్థుల చదువు స్థాయిపై ప్రత్యక్ష అంచనా

జిల్లా విద్యాశాఖ అధికారి టైమర్‌ను ఉపయోగించి ఎస్సీఆర్టీ ఐటమ్ బ్యాంక్‌లోని పేరాగ్రాఫ్‌ను విద్యార్థులతో చదివించారు. పరీక్ష ఫలితాల ప్రకారం కొందరు విద్యార్థులు సరిగా చదివినట్లు, మరికొందరు విద్యార్థులు చదవడంలో వెనుకబడి ఉన్నట్లు గుర్తించారు. చదవలేకపోతున్న విద్యార్థులకు మరింత ఎక్కువగా సాధన కల్పించాలని,



వ్యక్తిగత శ్రద్ధతో బోధన చేయాలని ప్రధానోపాధ్యాయులకు మరియు మూడో తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులకు సూచించారు.

### జాతీయస్థాయి ఎఫ్ ఎల్ ఎస్ పరీక్ష నేపథ్యంలో సూచనలు

ఎఫ్ ఎల్ ఎస్ జాతీయస్థాయి పరీక్ష మార్చి మొదటి వారంలో నిర్వహించనున్న నేపథ్యంలో, జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు. మహబూబ్ నగర్ జిల్లా జాతీయస్థాయి ఎఫ్ ఎల్ ఎస్ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించే విధంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమిష్టిగా బాధ్యతతో యాక్షన్ ప్లాన్ ప్రకారం పనిచేయాలని ఆదేశించారు.

### రాష్ట్రస్థాయి బృందాల సందర్శన నేపథ్యంలో...

రాష్ట్రస్థాయి నుంచి ప్రత్యేక బృందాలు జిల్లాలో ఎఫ్ ఎల్ ఎస్ అమలు తీరును పరిశీలించనున్న నేపథ్యంలో, అన్ని పాఠశాలల్లో యాక్షన్ ప్లాన్‌ను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.

### మాక్ టెస్టుల విశ్లేషణపై సూచనలు

మాక్ టెస్ట్1, మాక్ టెస్ట్2లో విద్యార్థులు వెనుకబడిన ప్రశ్నలను ఉపాధ్యాయులు విశ్లేషించి, ఆ ప్రశ్నలపై ఎక్కువసార్లు సాధన చేయించాలని, వేగంగా.. ఖచ్చితంగా చేయగలిగే విధంగా శిక్షణ ఇవ్వాలని, విద్యార్థుల వ్యక్తిగత అభ్యాస స్థాయికి అనుగుణంగా బోధన చేయాలని

జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు. సమగ్ర లక్ష్యం

ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థి మూడవ తరగతిలో చదువడం, రాయడం, గణితంలో నైపుణ్యం సాధించేలా సమర్థవంతమైన బోధన జరగాలని, విద్యార్థుల అభ్యాస స్థాయిని నిరంతరం మానిటరింగ్ చేసి మెరుగుపరచాలని జిల్లా విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి తో పాటు జిల్లా సెక్టోరియల్ అధికారి ఎండి షర్ఫుద్దీన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# ఆమనగల్ అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం

**సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ్మ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(ఆమనగల్లు):** ఆమనగల్ మున్సిపాలిటీ అభివృద్ధి బీఆర్ఎస్ పాలనతోనే సాధ్యమని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ్మ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సయ్యద్ ఖలీల్‌కు మద్దతుగా, ఆమనగల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోనుగోటి అర్జున్ రావుతో కలిసి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలకు ఓటు వేస్తే ఆమనగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పాలనతోనే సాధ్యమని ప్రజలకు వివరించారు. ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారానే అభివృద్ధి పనులు జరిగాయని, గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఓటర్లకు తెలిపారు. మున్సిపాలిటీ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన బీఆర్ఎస్ పాలనతోనే సాధ్యమని పేర్కొంటూ, ఆమనగల్ మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాముసుంతల సర్పంచ్ శ్రీను నాయక్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుత్తి బాలస్వామి, సైదులు, శంకర్, పరమేష్, శేఖర్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

# తెగిన విద్యుత్ వైర్లు తప్పిన పెను ప్రమాదం

**విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి : గడ్డమీది రేఖా లక్ష్మణ్**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ సర్కిల్ పరిధి మీర్పేట్ లో 33 కెవి విద్యుత్ వైర్లు తెగిపడడంతో ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మీర్పేట్ డివిజన్ కమల నెహ్రూ కాలనీ, సాయి నగర్ కాలనీ వద్ద గురువారం ఉదయం 33 కెవి విద్యుత్ వైర్లు తెగి పడడంతో పాటు భారీ శబ్దం రావడంతో కాలనీ వాసులు భయభ్రాంతులకు గురయ్యారని ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని కాలనీవాసులు తెలిపారు. గతంలో కూడా విద్యుత్ వైర్లు తెగిపడి గృహ పరికరాలు దగ్ధమైన సందర్భాలు ఉన్నాయని ఇప్పటికైనా విద్యుత్ అధికారులు ఇండ్ల మధ్యలో ఉన్న విద్యుత్ వైర్లు తొలగించి స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరారు. విద్యుత్ వైర్లు తెగి రోడ్డుపై పడిన విషయాన్ని మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లామని విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి 33 కెవి విద్యుత్ వైర్లను అండర్ గ్రౌండ్ నుంచి తీసుకెళ్లాలని సూచించడం జరిగిందని, విద్యుత్ అధికారులు వెంటనే చొరవ తీసుకొని కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మాజీ కార్పొరేటర్ గడ్డమీది రేఖా లక్ష్మణ్ ముదిరాజ్ కోరారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి



**చౌటుప్పల్.ఫిబ్రవరి 5 క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ లో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో అన్ని వార్డులలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికలఓ భాగంగా గురువారం 19,09,10, 11 వార్డులో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. చౌటుప్పల మున్సిపాలిటీ పదో వార్డ్ లో బొడిగే బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎండీ ఖదీర్, మారుపాక నరేష్ గౌడ్లు మునుగోడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అన్ని వార్డుల్లోని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రేప రమ్య రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,పదో వార్డు నాయకులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, పల్చం సత్యం, పల్చం శీను, మహమ్మద్ చాంద్ పాషా,చింతల మహేందర్, ఎండి హజీజ్, ఏ శంకర్, పోలోజు శ్రీనివాసచారి, ఎరుకల సాయిగౌడ్, దీప నరేష్,కానుగు మధు, ఎండి సమీర్, భరత్, మెరుగు ప్రవీణ్,ఎక్కల దేవి, హరీష్, ఎండి ఆజం, రాచకొండ బన్నీ, దీప సిద్ధార్థ,అన్నం కైరం కొండ, శ్రీనివాస్, బాలరాజ్, పార్టీ కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలను బయపెడుతున్న పెద్దపులి

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 05:** నెలరోజులుగా ఊర్లు మొత్తం చుట్టేస్తున్న పెద్దపులి.సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలంలో సైతం పులి సంచారం జరిగినట్టు ఆనవాళ్ళు.గడిచిన 20 రోజుల్లో సుమారు 9 లేగ దూడలను చంపితిన్న పులి.నెల రోజులుగా అటవీ శాఖ అధికారులకు చుక్కలు చూపిస్తున్న టైగర్.యాదాద్రి భువనగిరి జిల్లాలోని తుర్కపల్లి, యాదగిరిగుట్ట, రాజాపేట, ఆలేరు, మోటాకొండూర్, ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్, పారుపల్లి గ్రామాల పరిధిలోకి పెద్దపులి ప్రవేశించిందంటున్న ఊహాగానాలు. గురువారం రోజున రాయిపల్లి గ్రామ పరిధిలోకి వచ్చినట్లు పాదముద్రలు ఉన్నట్లు గ్రామస్థుడు సాయికుమార్ ఫారెస్ట్ అధికారులకు సమాచారం చేరవేసినట్లుగా ఊహాగానాలు, అయినప్పటికీ ఆత్మకూరు(ఎం), మోత్కూర్, గుండాల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్నారు ఫారెస్ట్ అధికారులు అంటూ జనాలలో నానుతుంది.వ్యవసాయ బావుల వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచనలు అంటూ జనాలలో ప్రచారం.సుమారు 300 కిలోల బరువున్నది పెద్దపులి అంటూ, పెద్దపులి సంచారంపై ఫారెస్ట్ ఆఫీసర్లు అలెర్టుగా ఉండాలంటున్నారని జనాలలో వాట్సాపులలో ప్రచారం. పెద్దపులిని





పట్టుకోవడం కోసం 10 మంది ఆఫీసర్లు 5 మంది చొప్పున 2 టీమ్ లుగా పెద్దపులి వెళ్లే రూట్ ను ట్రాక్ చేస్తున్నారని, రాత్రివేళ రోజు 30 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తున్నట్లుగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్నారు ఫారెస్ట్ అధికారులని జనాలలో ప్రచారం. వాస్తవం ఏమిటో అధికారులు తెలిపిన ప్రజలలో ఉన్న భయం, ఊహాగానాలను తొలగించిన వారు అవుతారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం పోరాటానికి సిద్ధం కావాలి

### ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి


కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలతో మోడీ మెడలు వంచుతామని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. గురువారం నాంపల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రం సమ్మె బులిటెన్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలు వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. రైతాంగం కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడుతుంటే ఇవేమీ పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్పు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారని అన్నారు. ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కుసంఘం పెట్టుకునే హక్కు జీతభత్యాల కోసం భేరసారాల హక్కు కోల్పోతారన్నారు. పనిగంటలు విపరీతంగా పెరుగుతాయన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26



వేలు అమలు చేయాలని స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆశ వివోఏ మధ్యాహ్న భోజనం అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని అసంఘటితరంగా కార్మికులకు కార్మికులకు సంక్షేమ బోర్డు లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ఆపకపోతే ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు, మేధావులు అందరూ ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని అందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు గాదెపాక మరియమ్మ, సులోచన, డ్రైవర్స్ యూనియన్ నాయకులు నాంపల్లి సత్యం, శ్రీశైలం, ఈరమ్మ రాములమ్మ, పార్వతమ్మ, నాగమ్మ, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# చేసేది ఉపాధ్యాయ వృత్తి.. చేసింది తప్పుడు ప్రవృత్తి..!

**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):-** సమాజానికి మార్గదర్శిగా నిలవాల్సిన ఒక ఉపాధ్యాయుడు, కామవాంఛతో కళ్లు మూసుకుపోయి ప్రవర్తించాడు. అక్రమ సంబంధంతో ఒక పచ్చని సంసారంలో చిచ్చు పెట్టాడు. ఆ అవమానాన్ని తట్టుకోలేక సదరు మహిళ భర్త, ఆత్మహత్యకు యత్నించిన ఘటన మర్రిగూడ మండలంలో కలకలం రేపింది.అసలేం జరిగింది..స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మర్రిగూడ మండలంలోని వెంకెపల్లి గ్రామానికి చెందిన, ఓ వ్యక్తి ప్రస్తుతం ఆమనగల్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఈ 'పంతులు' తన సొంత గ్రామానికి చెందిన, ఒక వివాహితతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు.ఈ నెల 2వ తేదీ రాత్రి, సదరు మహిళ భర్త ఇంట్లో లేని సమయం చూసి, ఉపాధ్యాయుడు ఆమె ఇంటికి వెళ్లాడు. అయితే అనుమానం వచ్చిన భర్త అకస్మాత్తుగా, ఇంటికి చేరుకోవడంతో వారిద్దరూ రెడ్ హ్యాండెడ్గా దొరికిపోయారు.



దీంతో ఆ రాత్రి ఇంట్లో పెద్ద ఎత్తున గొడవ జరిగింది. ఈ విషయం గ్రామం అంతా పొక్కడంతో, పరువు పోయిందని భావించిన భర్త, తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన స్థానికులు వెంటనే అతడిని రక్షించి, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్లోని అగస్య ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ప్రస్తుతం ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నాడు. అతని పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం.పరారీలో కీచక ఉపాధ్యాయుడు ఘటన అనంతరం గొడవ ముదరడంతో, సదరు ఉపాధ్యాయుడు గ్రామం నుండి పరారయ్యాడు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ, ఇలాంటి నీచమైన పనికి ఒడిగట్టడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకరి జీవితాన్ని నాశనం చేసిన ఈ కీచక ఉపాధ్యాయుడిపై, కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రచారంలో స్పీడ్ పెంచిన కారు

### కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్థన: పుట్టబంతి శిరీష ఎల్లయ్య

**కోదాడ ఫిబ్రవరి 05 ( క్రైమ్ మిర్రర్:** కోదాడ: మున్సిపల్ పరిధిలోని 4 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకుడిగా కృషి చేస్తానని





ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ 4 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పుట్ట బంతి శిరీష ఎల్లయ్య అన్నారు బుధవారం వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 4 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు కావున ప్రతి ఒక్కరు కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తి ఎదగాలని పట్నం వెళ్ళాడు-అంతలోనే బతుకు చాలించాడు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** సొంత ఊరిలో జీవనోపాధి దొరక్క పోయి , చేసుకుందామంటే భూమి లేకపాయే, బతుకు దెరువు కోసం పట్నం దారి పట్టాడు. అనంతరం ఎప్పటి అల స్వశక్తితోఎదగాలని చిన్న హోటల్ నిర్వహిస్తున్నాడు. ఆకస్మికంగా గుండె పోటు



రూపంలో తనువు చాలించాడు.కుటుంబ పెద్దను కోల్పోవడంతో నిరుపేద కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.వివరాలకు వెళితే నూతనకల్ మండల పరిధిలోని పెదనేమిల గ్రామానికి చెందిన బాషపంగు కృష్ణ (34) డిగ్రీ వరకు పూర్తి చేశాడు. ఉన్నత చదువులు చదివిన కొలువు రాకపోవడంతో భార్య పిల్లలను పోషించుటకై బతుకుదెరువు కోసం హైదరాబాద్ కు వెళ్ళాడు. కూలీ నాలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ ఉండగా, స్వయం ఉపాధితో పైకి ఎదగాలని ఉద్దేశంతో చిన్నపాటి హోటల్ నిర్వహిస్తుండగా అనుకోని విధంగా మృత్యువు గుండెపోటు రూపంలో కభళించింది. కుటుంబ పెద్దను కోల్పోవడంతో నిరుపేద కుటుంబం రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. రాజకీయ నేతల నివాళులు భాషపంగ కృష్ణ మరణ వార్తను తెలుసుకున్న పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన స్వగ్రామం పెదనెమిల లో నివాళులు అర్పించారు. వీరిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, సర్పంచ్ పాండవుల లింగయ్య,గుగులోత్ కృష్ణా నాయక్,మండల నాయకులు కాసోజు మదనాచారి, మస్కపురం వెంకన్న,చిప్పలపెల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.